Regd. No. H 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 21-12-73

**కౌసా +**

చెందామందుసేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. శక్తిప్తీగా తగ్గిపోయి హాయిగా నుండును. 'ఇసినోఫీలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లి రు 4-25

వి. యస్. శర్మా

రాయాజీపేట - నెల్లూరు

**జమీన్ రైతు**

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 49

23-12-73 ఆదివారం నుండి

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

ఉదయం ఆటతో ప్రారంభం

**PATTON**

పాటన్

రోజు 3 ఆటలు

మ. 2-45 సా. 6-15 రా. 9-45

నాల్గవ యుద్ధచిత్రం (కలర్)

# సంక్రాంతికి-
# మంత్రివర్గ విస్తరణ,
# పి. సి. సి. పునరుద్ధరణ?

రాష్ట్రరాజకీయ వాతావరణం ప్రశాంతంగావుంది. వెంగళరావు మంత్రివర్గానికి ప్రాతికూల్యం ఏమాత్రమూ లేకపోవడమే శుభసూచకం. మంత్రివర్గ నిర్మాణం పూర్తికాలేదుకనుక అది ఆశించిన కొందరికి సంతృప్తి కలిగించవచ్చును. ఆ కారణంగా కొన్ని వర్గాలలో గుసగుసలు, రణగుణధ్వనులు వినిపించవచ్చును. అయినా కేంద్రనాయకులు కావాలనుకుంటున్నట్లు యిరుప్రాంతాలలో హెచ్చుమందికి వెంగళరావు ఆమోదయోగ్యుడయినట్లే భావించవచ్చు.

సంక్రాంతినాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తవుతుంది. ఈలోగా ముఖ్యమంత్రి తన ప్రభుత్వ పాలసీలను అవకాశం దొరికినప్పుడల్లా వివరిస్తూవున్నారు. నీతివంతమయిన పరిపాలనా యంత్రాంగం లభించగలదన్నారు, సరేసరి. రాష్ట్రం అంతటినీ ఒకే ఆహారమండలంగా ప్రకటించి చెక్‌పోస్టుల అవినీతికి స్వస్తిచెప్పారు. రోడ్లు, భవనాల యింజనీర్లసభలో మాట్లాడుతూ కంట్రాక్టులను యివ్వడం విషయములో మంత్రులు జోక్యంచేసుకోరని చెప్పేశారు. ఇంజనీర్లుమాత్రం నాణ్యమైన పనితనాన్ని వ్యవధిలో ప్రదర్శించాలిఅన్నారు.

**మా హైదరాబాదు విలేఖరి**

మరి అన్నిటికంటె అప్రియమైన మాట కూడా చెప్పడానికి ఆయన వెనుకాడలేదు. వచ్చేసంవత్సరానికి 40 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేందుకు కొత్తపన్నులు వేయగలమన్నారు. అంతేకాదు, అయిదవ ప్రణాళికాకాలంలో 250 కోట్ల రూపాయలమేరకు పన్నులు అదనపు ఆదాయంకోసం వేయవలసివుంటుంది. నాగార్జునసాగర్ కాల్వల కోసం 80 కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఆ పని పూర్తిచేస్తామన్నారు. ఈవిధంగా ప్రియాలను, అప్రియాలను ఆయన చెప్పకొనిపోతున్నారు.

ప్రధాని ఇందిరాగాంధీ, కేంద్రనాయకులు ఆయనపై ఉంచిన కార్యభారం ఆయనకు తెలుసు. అది షట్సూత్ర ప్రణాళిక అమలు. అందుకే మొదటి మంత్రివర్గ సమావేశంలోనే కేంద్రప్రభుత్వం రూపొందించిన రాజ్యాంగశాసనం అమెండ్‌మెంట్ బిల్లును ఆమోదించారు. షట్సూత్ర ప్రణాళిక అమలుచేయడానికే అది ఆమోదించబడింది. దానితో ముల్లులాగా గుచ్చుకుంటున్న ముల్కీ రూల్సు, తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దవుతాయి. ఆ విధంగా వెంగళరావు మంత్రివర్గం ప్రతిబంధనాలు లేని సమైక్య రాష్ట్రానికి ప్రతీక కాగలదు.

నిజంగా రాష్ట్ర సమైక్యతకు పునాది ఆనాడు పడుతుంది. కేంద్రనాయకులు ఇటు మంత్రివర్గాన్ని పటిష్టం చేయడానికి తీసుకొనే చర్యలతో, మొత్తం రాష్ట్ర కాంగ్రెసు పునర్నిర్మాణం ప్రతిపాదనలు కూడా జనవరినాటికి సిద్ధం అవుతాయి; లోక్‌సభ సమావేశాలు సమాప్తమయేసరికి జరిగినా జరగవచ్చు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఇంకొక అడ్‌హాక్ కమిటీ శ్రీ మూర్తిరాజుగారి అధ్యక్షతన త్వరలోనే అవతరించబోతుందని రాజకీయవర్గాల అంచనా. రాష్ట్రపతి పాలనకు ముందుగా రాష్ట్ర కాంగ్రెసు రద్దయింది; కాంగ్రెసు రాష్ట్రపతి పాలన క్రిందకు పోయింది. దాని స్థానంలో ఒక హైపవర్ కమిటీ కాంగ్రెసు కార్యదర్శి యూనస్ కన్వీనరుగా వచ్చింది. అదికూడా అల్పాయుష్షుగానే ముగిసింది. పి.వి.మంత్రివర్గం పోవాలనే అది చేసిన రాజకీయం. దాని తర్వాత నామరూపాలు లేకుండా పోయింది. ఆ నాటినుండి నేటివరకు ఆ కమిటీ కోల్డుస్టోరేజిలోనే ఉంటూవచ్చింది. ముందు వచ్చిన హైపవరు కమిటీకంటె వెనుకవచ్చిన రాష్ట్రపతి పాలన ఎంతవాడిగా తయారయినా ముందుగానే అంతమయింది.

కేంద్రనాయకులకు పార్టీ సంస్థ లేక పోయిన లోపం మొదటిసారిగా అక్టోబరులో స్పష్టమయింది. ఆరుసూత్రాల పథకం ఆమోదింపచేసే సమావేశాన్ని ఎవరు పిలవాలి? పార్టీనాయకుడు పి. వి. పిలిస్తే వేర్పాటువాదులు గైరుహాజరయి

—కొనస 7 వ పేజీలో



వెంగళరావు నాయకత్వంపట్ల నెల్లూరువారి అభిమానం పూలమాలల రూపంలో వెల్లువై ప్రవహించింది! హైదరాబాదులో కొత్తనాయకునితో మనవారు- ఎడమనుండి: గునుపాటి రామచంద్రారెడ్డి, వెంగళరావు, టి. ఎజ. అనసూయాదేవి; పైవరుస- పులిగం దశరథరామరెడ్డి, వెంకటగిరిరాజా, ఒరేపల్లి వెంకటసుబ్బయ్య, తిక్కవరపు సుబ్బరామరెడ్డి, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి

గూడూరు వస్తున్నారా! స్వాగతం!!

అందరికీ అందుబాటులో

రైల్వేస్టేషను, బస్టాండులమధ్య-

మాడరన్ హోటల్ ప్రక్కన-

రుచికి శుచికి, మర్యాద మన్ననలకు పేరొందిన

**హోటల్ స్వాగత్**

మాంసాహార భోజనశాల

ముత్యాలపేట — గూడూరు

మీకు స్వాగతం ఇస్తున్నది

డిన్నర్లు పార్టీలకు షడ్రసోపేత భోజనం సమకూర్చడం మా ప్రత్యేకత.

భవదీయుడు,

టి. లోకేశ్వరనాయుడు

ప్రొప్రయిటర్.

విచ్చేయండి

త్వరలో ప్రారంభం

**బికె - గ్వాలియర్**

**కేలికో**

**కౌంటర్ షో రూమ్**

క్రిస్టమస్- న్యూయియర్ పండుగలకు సరిక్రొత్త రకములు వచ్చియున్నవి. మీరాకకొరకే ఎదురుచూస్తున్నాము.

★ ★ ★

**కామధేను సిల్క్ హౌస్**

చిన్నబజార్ - నెల్లూరు.

టెలిఫోన్: షో రూమ్ 348. Res. 948.

మేనేజింగ్ పార్టనర్:

రాయపరపు పాండురంగగుప్త.

# ఉన్నమాట—

## ఇంజనీర్లకు ముఖ్యమంత్రి హామీ– ఆయన చిత్తశుద్ధి, ప్రజల సహకారం వేచి చూడవలసిన అంశాలు!

'కంట్రాక్టర్లకు పనులు ఇవ్వడంలో ఏ మంత్రి జోక్యం చేసుకోబోడు. పార్టీ నిధులు వసూలు చేయవలసిందిగా ఆదేశించబోరు. అందువల్ల ఇంజనీర్లు నిజాయితీగా, కర్తవ్యనిష్ఠతో పనిచేయాలి. విధినిర్వహణలో కలుగజేసుకుంటారనేభయం వద్దు.'

ఇంజనీర్లకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇచ్చిన సలహా ఇది. సమర్థులు, నిజా

**యథార్థవాది**

యితీపరులైన ఇంజనీర్లకు ప్రోత్సాహం కల్గిస్తామనికూడా వెంగళరావుగారు హామీ యిచ్చారు. ఈ పాతికేళ్ళ స్వరాజ్యంలో, ఇంత ధైర్యంగా, ఇంత ఆత్మవిశ్వాసంతో, ఇంత మంచిమాట చెప్పగలిగిన ముఖ్యమంత్రికాని, సాదామంత్రికాని లేరు. తన నాయకత్వంలో ప్రజలు పెట్టుకున్న ఆశలు వ్యర్థమైనవి కావని శ్రీ వెంగళరావు చాటుతున్నారు. వెంగళరావుకు క్రియాశీలి అని పేరు; అందువల్ల ఆయన మాటలకు, చేతలకు తేడా వుండదని భావించవచ్చు. అయినా ఈ వ్యవస్థలో అంత ఖచ్చితంగా కఠినంగా వుండడం ఎవరికైనా సాధ్యమా అనే సందేహం వుండకుండాపోదు. ఆపాదమస్తకం అవినీతితో కుళ్ళిపోయిన వ్యవస్థలో మనం వున్నామనేది ధ్యానంలో వుంచుకుంటే, పాపం, వెంగళరావుగారు తొందరపడి పెద్ద పెద్ద ఆశయాలు ఆదర్శాలు అభిమతాలు ప్రకటిస్తున్నారేమోననిపించడంకూడా సహజమే. అయినన్ను కాలుబట్టి క్రిందికి లాగకుండా, కనీసం రాబోయే మూడేళ్ళయినా అధికారంలో వుండనిస్తే మార్పును, మంచి ఫలితాలను చూపించగలడని నమ్మకం నా మటుకు నాకుంది.

వెంగళరావుగారు నాయకుడుగా నియుక్తుడైనప్పుడు, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు ఆయన చేసిన ప్రసంగాలు ఎంతో సముచితంగా ఆశావహంగా వున్నాయి. పరిశుభ్రమైన పరిపాలన నివ్వగలనని ఆయన వాగ్దానం చేశాడు. ఇంకేం కావాలి? ఆ ఒక్కమాటలో అన్నీ ఇమిడివున్నాయి. ఈ రచయిత అవకాశం వచ్చినపుడంతా గొంతు చించుకుంటుండినది ఇదే. మనకు కావలసింది సోషలిజాలు, గీషలిజాలుకాదు; అవినీతికి ఆస్కారంలేని, బలహీనుడైన పౌరుడికికూడా న్యాయం జరిగే పరిశుద్ధమైన, పవిత్రమైన పరిపాలన అవసరమని ఈ దాదస్తుడు నెత్తినోరు బాదుకొన్నాడు. ఇదే కాదు, దేశహితాన్ని కోరే ప్రతి ఒక్కరూ అభిలషించేదదే. కాని ఈ

—కొరవ 8 వ పేజీలో

## కొత్త మంత్రివర్గం



10 తేది ప్రమాణస్వీకారం చేసిన మంత్రివర్గం: ఎడమనుండి కుడికి వరుసగా—మొదటివరుస: డాక్టర్ సి.హెచ్. దేవానందరావు, వి. కృష్ణమూర్తి నాయుడు, కె. రాజమల్లు, ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, గవర్నరు ఖండూభాయిదేశాయ్, పి. వి. సుబ్బారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి, పి. ఎస్. రెడ్డి, ఎం. లక్ష్మీదేవి; రెండవవరుస: బత్తిన సుబ్బారావు, జె. చొక్కారావు, టి. రాజారాం, సాగి సూర్యనారాయణరాజు, ఉకలావు లక్ష్మణదాస్, దళ్ళా సుబ్బరాయుడు, ఇబ్రహీం అలీ అన్సారి.

# ఈదేశం కాంగ్రెస్‌వారి గుత్త!

మనకు స్వతంత్ర రాష్ట్ర ప్రభుత్వం వస్తుందో, లేదో మళ్ళీ ప్రదర్శనలుఆరంభమైనవి. కారణం? రాష్ట్రాన్ని రెండుగా చేయవలసిందని రెండుద్యమాలు రాగా, రెండు ప్రాంతాల విభజనవాదులు ఇంటిగ్రేట్ ఐపోయి విభజనకోరగా, ఏకంగానే రాష్ట్రాన్ని వుంచి దానికొక స్వతంత్ర ప్రభుత్వాన్ని నిర్మాణం చేయడమా, ఔరా, ఏమి ఈ విపరీతము!– ఇదీ ప్రదర్శకుల వాదం.

ఈ ప్రదర్శకులు ఒక విషయం మరిచినట్లున్నారు. ఈదేశం కాంగ్రెస్ వారి గుత్త. కాదంటారా? మావాదం ఏమంటే, కాంగ్రెసేతర పార్టీలలో ఎంతటి కళంక రహితులున్నా, మహామహులున్నా, చిత్తశుద్ధి నూటికి నూరుపాళ్ళుగలవారున్నా, కాంగ్రెస్ వారువచ్చి ఉద్యమాన్ని కలిసినపుడే తెలంగాణాలో, ఆంధ్రలో ఉద్యమాలు (విభజనకోరే ఉద్యమాలు) దంత ప్రచండంగా విజృంభించినవి. వారు వచ్చిపడగానే, ఉద్యమాలు రెండు కావుంలో పడ్డబడినవి.

కాంగ్రెసేతరులు మళ్ళీ మంటవేసి ప్రజ్వలింపజేస్తామంటారు. అతి శాంతియుతంగా తమ ఉద్యమాన్ని నడుపుతామంటారు. జరిగిన అన్యాయాన్ని, ద్రోహాన్ని ఖండిస్తామంటారు. వీరి ప్రయత్నాలకు ప్రజలు ఎంతవరకు దోయూతనిస్తారో, ఇవ్వగలరో, ఇచ్చే అవకాశం వున్నదో తెలియదు.


ఈ సమయంలో వినయపూర్వకంగా మేమొక సూచన చేయదలచినాము. విభజన వాదాన్ని విడిచిపెట్టకుండా, ఆరు పాయింట్ల సూత్రావళి ఎట్లా అమలు జరుగ

**దుండి జగన్నాథం**

తుందో చూడరాదా? ఆ సూత్రావళి సమస్య పరిష్కరింపలేదని విభజనవాదుల విశ్వాసమైనపుడు, ఆ భావాన్ని ప్రజలు అనుభవపూర్వకంగా గ్రహించేవరకు వేచివుండకూడదా? ఈలోగా తమ అభిప్రాయాలను వారు తెలియజేయవచ్చును. తమ ఆక్షేపణ

—కొరవ 8 వ పేజీలో


Phone : 532
Grams : "ASHOKWINES"




**Proved and Approved by all Classes**

# 'Puploo' Beer

A BEER WITH A CHEER

A PRODUCT OF

**Mohan Gold Water Breweries Ltd.**

DALIGUNJ — LUCKNOW

Sole Selling Agents For Andhra Pradesh

M/s. ASHOK WINES

16/99 Athithota Agraharam

TRUNK ROAD — NELLORE-1 (A. P.)

